# హస్తం గుర్తుకు ఓటేస్తే కటిక చీకట్లే

- రైతుల కష్టాలు తీర్చింది సీఎం కేసీఆరే
- కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మొద్దు
- పాత రోజులు తెచ్చుకోవద్దు
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- పాలకుర్తి మండలంలో ముమ్మర ప్రచారం


కొత్తపల్లి సమావేశంలో మాట్లాడుతున్న రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

పాలకుర్తి, నవంబర్ 20: హస్తం గుర్తుకు ఓటేస్తే పల్లెల్లో కటిక చీకట్లు అలుముకుంటాయి రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు గ్యారెంటీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. పొరపాటున గెలిపిస్తే మళ్లీ పాతరోజులు వస్తాయని హెచ్చరించారు. సోమవారం పాలకుర్తి మండలం రామారావుపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాదయాత్రల్లో పాల్గొన్నారు. మహిళలు, వృద్ధులు, రైతులు, యువకులు యాత్రలో పాల్గొని కారుగుర్తుకు ఓటువేస్తామని, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా గెలిపిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కోరుకంటి మాట్లాడారు. బీఆర్ఎస్‌ను ఆదరిస్తే రాబోయే రోజుల్లో ఆసరా పెన్షన్లు, రైతుబంధు నగదు పెంచుతామని చెప్పారు. రామగుండంలో అందుబాటులో ఉంటున్న తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు కౌశికహరి, గోపు అయిలయ్యయాదవ్, వైస్‌ఎంపీపీ ఎర్రంస్వామి, కార్పొరేటర్ కౌశికలత, సర్పంచ్‌లు మల్లేత్తుల శ్రీనివాస్, షేర్లలక్ష్మిపతి, ఎంపీటీసీ సంతపూరి ప్రియాంక, పార్టీ మండలాధ్యక్షుడు ఇంజపూరి నవీన్‌కుమార్, నాయకులు అల్లంరాజయ్య, చింతకింది సత్యనారాయణ, కొప్పు రాజేశం, మధన్‌మోహన్‌రావు, శంకర్, శ్రావణ్‌కుమార్, గుళ్లశ్యాం, నగేశ్, సమ్మయ్య, బుట్టిశ్రీకాంత్, గాజుల ప్రసాద్, కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

**మీ ఆశీర్వాదంతోనే మెడికల్ కాలేజీ**

గోదావరిఖని, నవంబర్ 20: తెలంగాణ ఉద్యమకారుడిగా 45 రోజుల పాటు జైలు జీవితం అనుభవించి 120 ఉద్యమ కేసులు ఉన్న మీ ఆశీర్వాదంతో గత ఎన్నికల్లో గెలిచి రామగుండం నిరుపేదల ఆరోగ్యం కోసం మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయించానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం స్థానిక కూరగాయల మార్కెట్‌లోని మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవానికి ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ గొప్ప పథకాలను అమలు చేస్తున్నారన్నారు. 55 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పాలనలో ఆకలి చావులు ఆత్మహత్యలు తప్పా ఏమి కనిపించవన్నారు. సీఎం కేసీఆర్ 14 యేళ్ల పాటు తెలంగాణ ఉద్యమం కోసం పోరాడారని కేవలం పదేళ్ల కాలంలోనే రాష్ట్రంను పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటే సి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి, కమిటీ బాధ్యులు సంపత్, సంపత్ రెడ్డి, నాయకులు నూతి తిరుపతి, నీరటి శ్రీనివాస్, సత్యప్రసాద్, వీరాలాల్, పద్మక్క, జ్యోతి, పోచమ్మ ఉన్నారు.


చందర్‌తో సెల్ఫీ తీసుకుంటున్న యువతులు

**కార్మికుల హక్కులు సాధించిన..**

జీడీకే-1 సీహెచ్‌పీలో కోరుకంటి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ కటిక చీకటిలోకి నెట్టివేసిందన్నారు. సీఎం కేసీఆర్ కారుణ్య నియామకాల పేరుతో హక్కును పునరుద్ధరించడంతో దాదాపు సుమారు 20వేల మంది కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు దక్కాయన్నారు. సకల జనుల సమ్మెలో కార్మికుల వేతనాలలో కోత విధించవద్దని తాను అసెంబ్లీలో సీఎం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారన్నారు. కాంగ్రెస్ సయాంలో జరిగిన అవినీతి కుంభకోణాలను సాకుగా చూపిన బీజేపీ ప్రభుత్వం ఎంఎండీఆర్ ఆక్ట్-2014ను ప్రవేశపెట్టి గనులను ప్రైవేట్‌పరం చేయడానికి చేపట్టిన వేలం పాటకు వ్యతిరేకంగా తాను నిరహార దీక్ష చేశానన్నారు. కాంగ్రెస్, బీజేపీలను చిత్తుగా ఓడించి మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారు. ఇక్కడ నాయకులు కెంగర్ల మల్లయ్య, గంధ్ర దామోదర్, జావిద్ పాషా, కనకం శ్యాంసన్, దాసరి శ్రీనివాస్, మల్లేశ్, శంకర్, మండ రమేశ్, మల్లారెడ్డి, పుట్ట రమేశ్, సాధన కుమార్, సుభాశ్, సదానందం పాల్గొన్నారు.


మంథని రూరల్: కార్యకర్తలు, నేతలతో కలిసి ప్రచారం చేస్తున్న మంథని అభ్యర్థి పుట్ట మధూకర్

# అధికారం కోసమే కాంగ్రెస్ ఆరాటం

- తనను గెలిపిస్తే అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- అరెంద బ్రిడ్జి, మర్రివాగు ప్రాజెక్టు నిర్మిస్తా
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- మంథని మండలంలో విస్తృత ప్రచారం
- అడుగడుగునా ఘన స్వాగతం

మంథని రూరల్, నవంబర్ 20: 'అధికారం కోసమే కాంగ్రెస్ ఆరాటపడుతున్నదని.. అందుకే అలవికానీ హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నది' అంటూ మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ మండిపడ్డారు. సోమవారం మండలంలోని ఖాన్‌సాయిపేట, ఖానాపూర్, చిన్న ఓదాల, గోపాల్‌పూర్, జిల్లలపల్లి, గద్దలపల్లి, బిట్టుపల్లి, అక్కెపల్లి, నగరంపల్లి, మల్లెపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే మోసాలు, స్కాములకు కేరాఫ్ అడ్రస్ అని దునుమాడారు. నమ్మకానికి అమ్మలాంటి పార్టీ కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని తేల్చిచెప్పారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. మనస్సుండి ఆలోచించే నాయకుడు ఉంటేనే మనం బాగుపడుతామన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఎన్నికలు ఓట్లు వచ్చాయని ఆగమై తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ఒక్కసారి కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోయి ఐదేండ్ల అభివృద్ధికి దూరమయ్యారని అన్నారు. ఖాన్‌సాయిపేట, సూరయ్యపల్లిలాంటి గ్రామాలు కల్వర్టులకు నోచుకోలేదని, అనేక ఏండ్లు వాగులు ఉప్పొంగితే రాకపోకలు నిలిచిపోయి ఇబ్బందులు పడ్డారని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత తనకు నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ఖాన్ సాయిపేట, సూరయ్యపల్లి గ్రామాలకు కల్వర్టులు నిర్మించి రాకపోకలకు ఇబ్బందులులేకుండ చేశానన్నారు. అంతేకాకుండా నాలుగేండ్లు అనేక సేవలు అందించామని, అభివృద్ధి సేవలు మీ కళ్ల ముందే ఉన్నాయన్నారు. మీ కళ్ల ముందే ఎంపీపీ, జడ్పీటీసీ, ఎమ్మెల్యే, జడ్పీచైర్మన్‌గా ఎదిగిన తాను ఈనాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చానని, మీ ఆదరణ, ఆశీర్వాదంతో ఎదిగినా మీ మధ్యలోనే ఉంటున్నానని, నిత్యం మీ కోసమే ఆలోచన చేస్తూ మీరు బాగుండాలని కోరుకుంటున్నానని తెలిపారు. మన ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఐదేండ్లలో ఏం చేశాడనే విషయాన్ని ఆలోచన చేయాలన్నారు. మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. కాగా, ఖాన్‌సాయిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు కుడుదుల రవి,తాటి అనిల్, తాటి బాలాజీలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి పుట్ట మధూకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, ఆర్‌బీఎస్ అధ్యక్షుడు ఆకుల కిరణ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, సర్పంచ్‌లు మంథని దుర్గమ్మ, పుట్ట వెంకటమ్మరాములు, ఎడ్ల పద్మబాపు, కెక్కర్ల సునిత, బుద్దార్థి రవి, పోగుల సదానందం, రాజయ్య, అలుగువెల్లి స్వరూపా వీరారెడ్డి, ఎరుకల తిరుపత్మ రవి, ఎంపీటీసీలు తోంబూరపు సుజాత తిరుపతి, పెగడ శ్రీనివాస్, మిరియాల ప్రసాద్ నాయకులు అయిలి సత్యనారాయణ, రవి, పర్శ బక్కన్న, బాపు ఉన్నారు.

**గెలుపే లక్ష్యంగా పని చేయాలి..**

మంథని, నవంబర్ 20: యువకులు బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. పట్టణంలోని గంగాపురిలో ఆర్ఆర్ గార్డెన్స్ మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన పలువురు యువకులు, పాలకుర్తి మండలం రాణాపూర్‌కు చెందిన నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువకులు సోమవారం పార్టీలో వీరికి మధూకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మంథని నియోజకవర్గాన్ని అనేక సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పాలించిందన్నారు. ఆ పార్టీ పాలనలో నియోజకవర్గం చీకట్లను తప్ప అభివృద్ధిని ఎన్నడూ కూడ చూడలేదన్నారు. మన ఓట్లతో ఎమ్మెల్యేగా ఎన్నికై అధికారాన్ని అనుభవించారు కానీ మన సమస్యలను మాత్రం ఎన్నడూ పట్టించుకోలేదన్నారు. 2014లో ఎమ్మెల్యేగా తాను ఎన్నికైన తరువాత సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. రోడ్ల, వంతెనలు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత తనకే దక్కిందన్నారు. ఓ వైపు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నా తల్లి పేరిట ఏర్పాటు చేసిన పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. బీఆర్ఎస్‌తో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతు న్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా తాను అందించిన సేవలను నియోజకవర్గ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన కోరారు. యువకులు సోషల్ మీడియాను వేదికగా చేసుకొని బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు.


మంథని: పార్టీలో చేరిన నేతలతో పుట్ట మధూకర్

# నృసింహుడి సన్నిధిలో ఎమ్మెల్సీ కవిత


ధ్వజ స్తంభం వద్ద మొక్కుకుంటున్న ఎమ్మెల్సీ కవిత, చిత్రంలో మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి/ధర్మపురి రూరల్, నవంబర్19: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామివారిని ఎమ్మెల్సీ కవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆమెకు, దేవస్థాన సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయంతోపాటు అనుబంధ ఆలయాల్లో పండితులు మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించారు. పూజల అనంతరం స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఇక్కడ ఈఓ శ్రీనివాస్, దేవస్థానం రెనోవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామన్న, ఇనుగంటి రమావేంకటేశ్వరరావ్, గందె పద్మశ్రీనివాస్, గునిశెట్టి రవి, చుక్క రవి, వేములు నరేశ్, గుంపుల రమేశ్, పల్లెర్ల సురేందర్, అక్కనపల్లి సురేందర్ ఉన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

వేములవాడ, నవంబర్ 19: అంబేద్కర్ ఆశయ సాధనకు యువత ముందుకురావాలని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సూచించారు. ఆదివారం సంఘం భవనంలో సంఘం పెద్దమనిషి కుమ్మరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చల్మెడకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. అనంతరం సంఘం సభ్యులను ఉద్దేశించి చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడారు. నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత అనుకుంటే సాధించలేనిది ఏమిలేదని సూచించారు. అసంపూర్తిగా ఉన్న సంఘం భవనాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. గెలిచిన వెంటనే సంఘం భవనాల పూర్తి నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నాయకులు గూడూరి మధు, నామాల లక్ష్మీరాజం, ముద్రకోల వెంకటేశం, నాయకులు పెంట రాములు, పెంట శంకర్, పెంట రాజ య్య, పెంట చంద్రయ్య, సావనపల్లి శ్రీధర్, పెంట నారాయణ పాల్గొన్నారు.